కథ

# ప్రారంభోత్సవం

**కరంటు మంత్రిగారు దళితుల పక్కా గృహ సముదాయాన్ని ఓపెన్ చేసేందుకు అంగీకరించి ఫలానా తేదీ ఉదయం తొమ్మిదిగంటలకు పెట్టుకోండి బావుంటుంది అన్నాడు. అలాగే అని వచ్చారు. ఆరోజు రానే వచ్చింది.**

పొద్దు పొడవక ముందు నుంచీ ఊరంతా హడావుడిగా ఉంది.

ఊళ్ళో పెళ్ళికి కుక్కల హడావుడంత

ఛ ఉపమానం బానోలేదు. ఇంకోటి గుర్తు రావడం లేదు గనుక పట్టేకపోదారి.

అయినా ఓపెనింగ్ అనడమే కానీ న్యాయంగ ఆయన ఇక్కడ ప్రత్యేకంగా చేసే నిర్వాకమేం లేదు.

ఎనక ఎవడో ఏ ఖయాల్లో ఉన్నపుడో ఇవి మంజూరయినయి. కొంత శ్రమ దానం చేసుకొమ్మని.

అయితే వచ్చిన పైసల్ని గ్రామ దేవతలు వాడుకొని ఏడాది దాటాక గానీ అసలు దార్లకు ఇవ్వలేదు

అప్పుడు ఇళ్ళు మొదలెట్టారు. శ్రమదానం చేసుకుంటూ తీరికగా కట్టుకునేసరికి మరో రెండేళ్ళయ్యింది. ఈలోపు రాజకీయ వాతావరణంలో మార్పొచ్చింది.

మంజూరు చేసిన పార్టీ ఓడిపోయింది. మరో పార్టీ గద్దెనెక్కింది.

అధికారం లేంది బతకలేమనుకునే జనం తంతు కప్పల తక్కెడ అయింది.

ఈడ నిలబడ్డ M.L.A. మొదటి కోటాలోనే ఏదో బోర్డిచ్చారు. ఏడాదియినాక జరిగిన మంత్రివర్గ వార్షిక మార్పులలో తంతే గార్లెబుట్టలో పడ్డట్టు దొరకలేదు గానీ. ఎవడో ఎనక నుంచి ఝాడించి తన్ని గార్లె బుట్టను అడ్డంగ ఉంచి దాంట్లోనే పడ్డాడనిపించాడు.

ఈడు మంత్రయ్యాడు. కరంటు శాఖ నిచ్చారు దళితుల బాధపడలేక.

ఈ మంత్రి పాపం M.L.A.గా ఉండగానే

నలభైపడిలో పడ్డా పెళ్ళాడలేదు.

అజయ్ ముఖర్జీ లెఖ్ఖ బ్రహ్మచారిగాడనుకోండి. పెళ్ళయితే వేసుకోలే.

సర్వేపల్లి రాధాకృష్ణగారు ఒకసారి 'ఊరి నిండా గేదెలుండి పాలు పుష్కలంగా దొరుకుతుంటే మనకు గేదె ఎందుకు? దాన్ని మోత బరువు ఎందుకు?' అన్నాడంటారు. ఈ మధ్యనే మరి గౌరవనీయుడైన మంత్రిగార్కి అట్టాంటి మాట ఆదర్శంగా గానీ ఉండదేమో?

అరె. తొమ్మిది దాటిపోయిందిగద. వస్తుంటారు అన్న హడావుడి సభ దగ్గర మొదలయింది.

దండలు పట్టుకొని వలువ ఖద్దరు అంగీలు వేసుకొని కొబ్బరి నూనె నిండా వ్రాసి నున్నగా దువ్విన పాపిళ్లతో రడీ అయిపోయారు.

ఏదో జీపు వప్పుడయింది ఇంతలో. జనంలో కదలిక మొదలయింది.

కానీ ఆ జీపు ఆగక వెళ్ళిపోయింది.

కాలం గడుస్తోంది. ఎన్ని మేకులు కొట్టుకున్నా మనం ఎంత చాతాళమంతులమైనా అరక్షణం కాలం ఆగదు. మంత్రయినా మనమైనా ముత్యాలమ్మయినా ఎదవ ముఖాలేసుకొని చూడడం తప్ప చేసెడిదేమీ ఉండదు.

ఒంటి గంటయింది. దాటింది. రెండు కావస్తోంది.

అసలు మంత్రిగార్ని వెంట పెట్టుకొని వస్తానని వెళ్ళినువాడి జాడ కూడా లేదు.

మంత్రిగారి ఆంతరంగిక భజన సమాజం కోసం కొబ్బరి బొండాలు నాటిలో పద్ధతిగా కలుపుకునేందుకు Black Cat సిద్ధం చేసారు.

Black Cat బ్రాండ్ ఎందుకు? అని మీరనుకోవద్దు. మంత్రిగారికి పిల్లి అన్నా పిల్లికి సంబంధించిన బొమ్మలన్నా మాలావు ప్రేమ. కనుక వారికి ప్రేమ పాత్రలవ్వాలంటే ఇలాటిదేదో చేస్తే వారికి

**చావా శివకోటి**

ఆనందం కల్గుతుంది గదా. (పిల్లినే పెంచి వెంట ఉంచుకోవడం మరీ బావుండదు గనుక.) నాల్గు గంటలూ కొట్టింది. అప్పటికి మిగిలిన వాళ్ళు తోవ పట్టారు.

మంత్రిగారిదేముంది. ఇట్లాగుంది అని చెప్పాను. 'మీరు invite వేయడం. నేను రాకపోవడమూ నా. ఎన్ని ప్రోగ్రాంలున్నా మొదట మీ దగ్గరకు రాంది ఎటూ కదలను' అని భుజంపై చెయ్యేసి సాగనంపారని వాక్కా గుండీలు విప్పి చెప్పుకొనడం మూలాన నిర్వాహకపు బృందం పాపం ఎవరిపైపూ సూటిగా చూళ్ళేక మొఖాలు చాటు చేసుకోసాగారు.

మంత్రిని జేబులో పెట్టుకొని వస్తానని వెళ్ళిన ఛోటానాయక్ పొద్దు భూమిలోకి దిగిపోయాక డీలాగా వచ్చాడు. అతగాడు కనిపించగానే పిచ్చి కొట్టుడు కొట్టాలనిపించింది మొదట. వారి వాలకం చూసినాక మంత్రికేమైనా జరగరానిది జరగలేదు గదా అన్న అనుమానం వచ్చింది.

అందరూ గుంపయి "ఏమయిందిరా!" అని ఒకేసారి అడిగారు.

ఛోటనాయక్ బండి దిగి నేల మీద పడిపోతూ "అరేయ్ ! మొదట కాస్త మంచి నీళ్ళయినా ఇవ్వండిరా! గొంతు తడారిపోతోంది" అన్నాడు నీరసంగా.

రాగి చెంబులతో నల్గుదయిదుగురు ఎవరి పద్ధతిలో వారు మంచినీళ్ళు ఇచ్చే ప్రయత్నం చేయడంతో మొదటి రెండు నీళ్ళ చెంబులూ ఢీకొని ఛోటానాయక్ పైన పడిపోయినాయి. మిగిలిన వాళ్ళలో ఇద్దరూ ఆగారు. ఒకడు దాహాన్ని తీర్చాడు. ఎత్తిన చెంబుదించకుండానే ఖాళీ చేసాడు. (పల్నాటి యుద్ధంలో) ఎత్తిన కత్తిని దింపటమెరగని బాల చంద్రునిలా

'ఇక చెప్పరా! అసలేం జరిగింది? మంత్రేడి? ఎందుకు రాలేదు? బాగున్నాడా?"

"బాగానే ఉన్నాడు" అన్నాడు ఛోటానాయక్.

"బాగుండి రాలేదా? అరే. ఏమనుకున్నాడు నాడు. అపోజిషన్ వాళ్ళు మారారు. మన ఇజ్జత్ పోయేగదా. పోతే పోయిందిలే బోడి ఇజ్జత్. గది ఈమధ్య కొనుక్కుంటే చౌకగానే దొరుకుతోంది గానీ గొప్పగ వెంట తిరిగి ఇట్టయితే జనం మన్ని వదిలేస్తేరు గద. ఆళ్ళు లేకపోయినక మనం ఒడ్డున పడ్డ చేపలమౌతంగదే. మనకెవడున్నా సి.ఎమ్. ఉన్నాడా? ఎనకటి కాలము దొడ్డి దోవన పైసభ కొచ్చేటిందుకు అని బోలేదు బాధపడిపోయినాడు ఈలోపు మైకు స్టేజీ పీక్కొనిపోయారు. సభ

జరిగేనాడు కొత్తగ ముండమోసిన సీను కనపడ్డది.

కొద్దిసేపాగి ఇంటికి మళ్లినాక 'అరె చిన్నా అసలేం జరిగిందిరా! ఉన్నది మనమేలే. ఫికర్ పడకు చెప్పు. ఎందుకు రాకపోయే? మన్నెందుకు ఇట్ల జేసినట్టు?' అన్నాడు బాధ ఎగతడితుంటే.

'ఆయనకు రావాలనే వుండది. కానీ బొచ్చు కుక్క' అని ఆగాడు.

'బొత్తు కుక్క ఏందిరా? మనోడి దగ్గర పిల్లి ఉంటది గదా''

'అది గాదే''

''ఏదిగాదు! ముఖ్యమంత్రిగారి బొచ్చుకుక్క వాడి కారు క్రింద పడలేదుగదా'' అన్నాడు ఆతృతగా.

'ఛ అదేం లేదే! కానీ బొచ్చు కుక్కకి జ్వరం'.

'మన మంత్రికి కుక్క లేదుగదరా. ఎవరి కుక్కకో జ్వరమొస్తే ఎందుకాగినట్టు' అన్నాడా వాయకుడు కోపంగా.

'మన మంత్రికికో **Setup** వుందట. పేరు సల్మా. ముట్టుకుంటే మాసిపోయేటంత అందం. పసుపు, ఎఱుపు రంగులో నాజుకుగా మెరుపు తీగేనట. ఆవిడకు మన మంత్రిగారితో సాహసం మీద రక్తముందునుంచే బొచ్చు కుక్కంటే ప్రాణామట. ఈయన దగ్గరయ్యేక కూడా ఆ కుక్క **No.1**అంటున్నారు. అంటే మంత్రిగారి **Setup** గారి కుక్కకు జ్వరం వస్తే దాని బాధకు తట్టుకొనలేక (వయసు మగడు అర్ధాంతరంగా వస్తే ఏడ్చినంతగా ఏడ్చి) ప్రోగ్రాములన్నీ క్యాన్సల్ చేసాడన్నమాట. సరే. మరి నువ్వు ఇప్పటి దాకా ఈ చావు కబురే అందించక అక్కడెందుకు ఉన్నట్టు'' అని ఉరిమాడు.

'ఆలస్యంగానైనా బయలుదేరుతాడేమోనని చూసాను. ఇంతలో అర్ధాంతరంగా **Setup** సల్మా వచ్చింది కంట తడిపెడుతూ. బొచ్చు కుక్కని చేతుల్లోకి తీసుకొని ముద్దులతో నింపి రొమ్ములకు బలంగా అద్దుకుంది. ఆనక మంత్రిగారివైపు చూసింది. 'దీనికేమైనా అయితే నేను బ్రతకలేనండీ' అని సందిలో మొహం దాచుకుని వలవలా ఏడ్చింది.

'సల్మాను సహా రాయించడం కుక్కను చూడడంతో కాలాతీతమైంది అక్కడే.

ఇక లాభం లేదని నిర్ధారణ చేసుకుని వెనక్కి వచ్చిన.


అయినా ఏం లాభం. వచ్చేసరికి ఈయ్యేళయ్యింది' అని ముగించాడు కథ.

'ఆ! మన మంత్రిగారి దగ్గర పిల్లి ఒకటుంది. అదేమైందిరా' అడిగాడు ఫకీరు.

'అదా పిల్లిని చూస్తే కుక్క ఊర్కోదు గదా! అంచేత ఈ ఫ్లాష్ నుంచి గురువుగార్ని బయటపడేసేందుకు గాను ఆయన వందిమాగదులలో ఒకడు మంత్రిగారి జ్ఞాపకార్ధం (ఉన్నా ఊడినా) దాన్ని తీసుకెళ్ళి పువ్వులలో పెట్టి సాకుతున్నాడట. ఇప్పుడది మంత్రిగార్ని గుర్తుపట్టలేని దశలో ఉందట. పిల్లి బొమ్మనొకదాన్ని చొక్కా జేబుకు కుట్టించుకొని మరీ తిరుగాడుతున్నాడట'.

హమ్మయ్య! ఈ చిక్కు విడిపోయిందన్నమాట' అని నిట్టూర్చాడు అన్నీ మరిచి ఛోటానాయక్ కానీ వారం తిరగకుండానే **Setup** సల్మాగారి కుక్క ఎదురింటి అమెరికా కుక్కతో పారిపోయిందన్నవార్త. మంత్రి నాల్గుమాసాల విశ్రాంతి. తరువాత పట్టువదలని విక్రమార్కునిలా మళ్ళీ అదేపనికి అదే మంత్రిని పిలిచి ప్రోగ్రాం పెట్టుకున్నారు.

''ఆయనతో తప్ప అది ప్రారంభంకావు. లేక



పోతే అట్టా ఉండిపోవాల్సిందే'' అని తమ అచంచల విశ్వాసాన్ని Openగా Publicగా ప్రకటించుకొని మంత్రిగారికి ఇంకొంచెం దగ్గరయి పెద్ద అవకాశాన్ని కొట్టేందుకు Baseవేసుకున్నారట.

అయితే ఈ మాట విన్న దళితులు 'గవర్నమెంటు డబ్బు అవ్వడమేంది. శ్రమ నాల్గనెలలు మేం వేయడమేంది! మా ఇళ్ళలోకి మేం పోవడానికి ఈ అడ్డమేంది' అని అడిగినారట చోటానాయక్‌ను బజాట్లోనే.

'ఇది అప్పోజిషన్ వాళ్ళు మన స్నేహాన్ని చెడిపేందుకు ఆడుతున్న నాటకం. నమ్మకండి అని (వాళ్ళ పని ఆనక పడదామనుకొని) 'ఇగో మన మంత్రిగారు దొడ్డ మనస్సుతో మనకు సుభం జరగాలని వస్తున్నాడు. పోయినసారి పాపం కుటుంబంలో బాగుండక రాకలేపోయిండు. నేను కల్సినపుడు చానా బాధపడిండు. మీ అందరికీ పేరు పేరున చెప్పమన్నాడు. అందుకే ఈసారి ఆయనే స్వయంగా ముహూర్తాలు చూయించి పెట్టినాడు' అని తేదీ, టైం చెప్పాడు ఛోటనాయక్.

'అయితే దగ్గర కొచ్చింది మంచిగ వేద్దం' అనుకుంటూ వెళ్ళిపోయారు జనం.

ఆరోజూ రానే వచ్చింది. ఎదురుచూసే పనిలేకుండా నడవేది గదా ఈ కాలం.

కాపు సభ అనగా ఛోటానాయక్ ఆరేంజిలోని పోలీసులను వందిమాగదులకూ పార్టీ ఇచ్చాడు. మందూ మాకూ సరిపడా ఉంచాడు.

తెల్లవారింది.

అదే మంత్రిగారు ప్రారంభం చేసే రోజు.

రాత్రి తలకెక్కింది. బలవంతంగ దింపుకొని కార్యక్రమం ఏర్పాట్లపై పడ్డారు.

ప్రారంభోత్సవపు టైంకల్లా ఏ లోపం లేకుండా బాగా చేసారు.

కానీ మంత్రిగారు అసలు హెడ్ క్వార్టరుకే వచ్చిన జాడ లేదు.

వెంటనే ఫోన్ కలిపారు గాబరాగా.

ఇంటి దగ్గర లేరు. బయలుదేరారు అని సమాధానమొచ్చింది.

కనుక ఎదురుచూడసాగారు.

చూస్తున్నారు. చూసారు రాత్రి దాకా.

బండబూతులు కూస్తూ రెచ్చిపోయి వచ్చిన కాలనీ జనం స్టేజీని పీకేసి కొత్త ఇళ్ళలోకి వారంతట వారే వెళ్ళారు. బుడ్డ బుడ్డ నాయకులు ఎదురుపడితే తరిమారు. అప్పుడొచ్చాడు. మంత్రిగార్ని తీసుకొచ్చే బాధ్యత తీసుకున్న ఛోటానాయాక్ తమ్ములుంగారు. వస్తూనే చావు కబురు చల్లగా చెప్పాడు.

అంతే అన్ను పట్టినట్టయి మూర్ఛపోయారు పాపం.

వాళ్ళకు శీతలోపచారాలు చేసి సేదదీరిన తరువాత పెద్దల కోసం తెచ్చిన సీమ సరుకు తలా అర గ్లాసుపోసు రా ముంగిట నిబ్బరంగా Study అవి విషయం చెప్పాడు. ఎవరో దుబాయి షేకును సల్మా నిఖా కట్టుకొని వెళ్ళిపోయిందట.

దేశ విద్యుశ్చక్తి విధానం రూపొందించాలని ఢిల్లీలో జరిగిన నాల్గు రోజుల సమావేశానికి వెళ్ళి మన ప్రోగ్రాం దృష్టిలో ఉంచుకొని మంత్రిగారు పట్నం చేరేసరికి ఈ పిడుగు పాటు వార్త.




''ఏమండీ నా బొమ్మ గీయరూ!'' గోముగా అడిగింది చిత్రకాముని భార్య భర్తని.

''ఇష్టం లేకపోతే చెప్పొచ్చుగా మీ ఇష్టమొచ్చినట్లు నా బొమ్మ గీసి దయ్యంలా వేసారు'' కోపంగా అంది భార్య.

''ఏమి చెయ్యనూ! బ్రహ్మ వేసిన తాపాన్ని ఎంత కవర్ చేద్దామన్నా అంతకు మించి రాలేదు'' బాధగా అన్నాడు భర్త.

—కంభాపులక్ష్మి ఆదిరెడ్డి, విజయనగరం

దీనికి తట్టుకోలేక చాలీ చాలని కరంటు Shokతగిలినట్టు విలవిలలాడిపోయాడు పాపం. తగిలిన గాయం మానిపేందుకు చాలా మందు పుచ్చుకున్నారట. అయినా గుండె పోటు పెరిగిందే గానీ తరగలేదట. కదలలేని స్థితి. సల్మాను గురించీ బొచ్చు కుక్క గురించీ పలవరింతలు. అలాంటప్పుడు అమ్మ వచ్చినా క్యాబినెట్ అత్యవసర సమావేశమున్నా సల్మా షేకుతో ఎదురుగా వెళ్తున్నా కదలడం మంచిది గాదు గదా! ఈగరపోయి బాగదవుతది. అంచేత అని ముగించాడు.

'మరి బొచ్చుకుక్కేమయింది' అడిగాడో పిచ్చి అనుయాయి.

'అదే కొండంత దెళ్ళిపోతే దిక్కులేదు. Afterall బొచ్చుకుక్క దేంది? అని కసిరి పాపం సల్మాపోయాక కుక్కా కనపడలేదు అన్నాడు దిగులుగా. అది ఉన్నా దానిలో సల్మాను చూసుకొని మంత్రిగారు తేరుకునేవాడేమో అన్న చిరు ఆశతో

'ఒహవేళ ఆవిడే తీసుకెళ్ళిందేమో?' అడిగాడింకొక డింభకుడు.

'ఇది మరీ అన్యాయం. ఎన్నిసార్లు మనం M.L.Aలను ఎన్నుకున్నా వాళ్ళు జనాన్ని రక్కున మరచిపోయినట్టు అంతగా ప్రేమించిన మంత్రిని అలా చేయడం నిజంగా పచ్చి ఘోరం' అన్నాడు ఛోటానాయక్.

'అయితే మన ప్రస్తుత కర్తవ్యం?' అడిగాడు ఛోటానాయక్ తమ్ముడు దిగాలుపడి.

'మొదట మంత్రిగార్ని షాక్ నుంచి తేరుకోనీవు. ఆనక ఆలోచిద్దాం' అని దండిగా ధైర్యం చెప్పాడు.

'సల్మా వార్త పేపరులో వస్తే' అనుమానంగా అడిగాడు అనుమానితుడు.

'ఇలా కాదు. భయంలేదు. అయినా సల్మా ఆయన ఇల్లాలా? లేచిపోయిందని రాయడానికి? పైగా లోకం దృష్టిలో మన మంత్రిగారు ఘటిక బ్రహ్మచారి. కుటుంబీకుడు కారు. అంటే స్వార్థం కూడా లేనట్లే. ఎవరి కోసం సంపాదించాలట' అన్నాడు నెపోలియన్ పోజులో.

'అవును బొచ్చుకుక్క కూడా కనపడలేదు పాపం' అన్నాడొకడు బాధగా.

'అంటే కుక్క కోసం కోట్లు సంపాదిస్తాటన్నటూ మీ దురాలోచన. సంపాదించేందుకు కుక్కలూ నక్కలూ అవసరమేముందిరా! ఛ. అసలు మంత్రిగారు మన అయ్యా కూడా మీకు అర్థమేగాకపోయె. ఇప్పటి దాకా చిల్లర మల్లరగా నొక్కేసిందంతా. వచ్చిన బాధ ఎల్లకాలం ఉంటుందిరా. తగ్గుతాది. అప్పుడు మరో గుంట అక్కరపడతాది ఆ తరువాతేందో చూడాలి. ఇకే పదవు'' అని లేచాడు.

పూచికపుల్ల లేకుండా కట్టిన స్టేజీని పీక్కుని పోవడాన బోసిగా అనిపించింది కరంటూ పోయింది.

'లాఫర్లూ, డాఫర్లూ ఈ దేశానికి ప్రతీకలై పాలించకముందే అది మనం ఏనాడో చేసుకున్న పాపం. వీడని శాపం అనుకుంటూ వెళ్తున్నాడు కొత్త పిచ్చోడు.

ట్యాంకు బండు మూలన తలదాచుకుని

వెన్నెల రాత్రిలో కన్నీరు కారుస్తున్న మానవత

ఎదురుగా కనిపిస్తున్న బుద్ధ భగవానుణ్ణో చూస్తూ

వీళ్ళు మనుషులయ్యేది ఎప్పుడు. ఈ కన్నీరాగేదెప్పుడు? అని అడుగుతున్నది.

నా పరిస్థితే నాకు అర్థం కావడంలేదు. ఇది నేను చెప్పగలనా? అని మొఖం చాటుచేసుకున్నాడు తథాగతుడు. M